మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 19-07-2025 | సంపుటి : 14 | సంచిక :43 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 19-07-2025 | Volume :14 | Issue:43 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం..త్వరలోనే



హైదరాబాద్, జులై 18: ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్యంయూ)కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రేపు (శనివారం) రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు తెలిపారు. కేసీఆర్ రాళ్ళు

2లో

## కాంగ్రెస్ మంత్రుల ఫోన్లు ట్యాప్..

## కేటీఆర్ సంచలనం!




2లో

## నగరంలో భారీ వర్షం

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన వర్షం నాన్‌స్టాప్‌గా పడుతూనే ఉంది. నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రోడ్లు నదుల్లా మారిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, మియాపూర్, మలక్‌పేట్, చంచల్‌గూడ, ముషీరాబాద్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షం నమోదైంది. చాలాచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి వచ్చాయి. కొన్నిచోట్ల వాహనాలు నీటిలో చిక్కుకున్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది.

వర్షంతో నెలకొన్న పరిస్థితులపై %+ఎవీజ% మానిటరింగ్ టీమ్‌లు అప్రమత్తమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించి, పలు ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించినట్లు అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరిందని స్థానికులు వాపోతున్నారు. వర్షానికి ప్రధాన రహదారులన్నీ జామ్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో వర్షం మోత అదనపు భారంగా మారింది.వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, రాబోయే 24 గంటల్లో కూడా హైదరాబాద్‌లో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది.భారీ వర్షం నేపథ్యంలో పౌరులు అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 040%-%29555500 నంబర్లకు సంప్రదించాలని %+ఎవీజ% విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణ రాజకీయాల్లో చిట్‌చాట్ చిటపటలు

# కౌంటర్..రీ కౌంటర్లతో ఢీ అంటే ఢీ



తెలంగాణ రాజకీయాలకు చిట్‌చాట్ మంటలు అంటుకున్నాయి. గంజాయ్ బ్యాచ్ అంటూ అధికారపక్షం విపక్షాన్ని టార్గెట్ చేస్తుంటే%ౌ% డైవర్ట్ రాజకీయాలు అస్సలొద్దు. దమ్ముంటే నిరూపించూ అంటూ విపక్షం అధికార పార్టీకి సవాల్ విసురుతోంది. అసలే తెలంగాణ రాజకీయాలు బనకచర్ల ఇష్యూతో భగభగ మండుతున్నాయి. ఇప్పుడు అగ్నికి ఆజ్యం అన్నట్లుగా చిట్‌చాట్ చిటపటలు కూడా అంటుకున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను గంజాయి బ్యాచ్‌తో పోల్చడంతో వివాదం రాజుకుంది.కేటీఆర్ చుట్టూ ఉండే వాళ్ళు డ్రగ్స్ తీసుకుంటారని, అతని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దుమారం రేపింది. కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకొని చనిపోయాడని, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను కూడా తెప్పించినట్లు రేవంత్ చెప్పడంతో తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేగింది. అంతేకాదు లోకేష్‌ను %ఖు=% ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలన్నారు రేవంత్. అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్‌లు ఎందుకు చేశారని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు రేవంత్ మరోవైపు రేవంత్ రెడ్డి చిట్ చాట్ మాటలపై బీఆర్ఎస్ మండిపడింది. గంజాయి బ్యాచ్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సవాల్ విసిరారు కేటీఆర్. డ్రగ్స్ కేసులు ఉంటే చూపించాలని, లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్నారు కేటీఆర్. గతంలోతాను చేసిన వైట్ చాలెంజ్‌కు..రేవంతే పారిపోయాడని%ౌ% అసత్య ఆరోపణలతో రేవంత్ ప్రజాసమస్యలను డైవర్ట్ చేస్తున్నారని ఆరోపించారు కేటీఆర్ మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రేవంత్ బూతులతో ఢిల్లీ కాలుష్యం పెరిగిందని, కేటీఆర్ రాష్ట్ర గౌరవాన్ని అంతర్జాతీయంగా పెంచితే..సీఎం రేవంత్ బ్యాగ్‌లు మోసి తెలంగాణ పరువు తీసారంటూ విమర్శించారు. రేవంత్‌కు కంపల్సివ్ లై సింద్రోమ్ ఉందని, రహస్య మంతనాలు రేవంత్‌కే సాధ్యమని విమర్శించారు. రేవంత్ బనకచర్లపై అడ్డంగా దొరికిపోయాడని, చర్చ జరిగిందని కేంద్ర మంత్రి నిమ్మల చెబుతుంటే%ౌ% రేవంత్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు హరీశ్.

రేవంత్ రెడ్డి చిట్‌చాట్ మంటలు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను మరింత హీటెక్కించాయి. కేటీఆర్, లోకేష్ రహస్య సమావేశాల ఆరోపణలు బీఆర్ఎస్, టీడీపీ మధ్య సంబంధాలను హైలెట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా%ౌ% బనకచర్లపై తెలంగాణ సమాజాన్ని రేవంత్ తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ రివర్స్ అటాక్‌కు దిగుతోంది. మొత్తానికి చిట్‌చాట్ రగడ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.

## తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదు



న్యూఢిల్లీ, జులై 18: రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఈరోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముందుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగాణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిందని.. ఇప్పుడు సెంటిమెంట్లు లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్‌ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు.కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి

2లో

## భారత కూటమి నుండి ఆప్ దూరం.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా అలయన్స్‌తో ఉన్న అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. ఆప్ పార్టీ ఈ రాజకీయ చర్య పార్లమెంటులో ప్రతిపక్షాల ఐక్య స్వరాన్ని బలహీనపరుస్తుందని భావిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత, కేజ్రీవాల్ పార్టీ ఈ కూటమికి దూరంగా ఉంది.పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21 నుండి ప్రారంభమై ఆగస్టు 21 వరకు కొనసాగుతాయి. ముందుగా ఈ సమావేశాన్ని ఆగస్టు 12 వరకు షెడ్యూల్ చేయగా, మోడీ ప్రభుత్వం దానిని వారం పాటు పొడిగించింది. సభలో మోడీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడానికి ఇండియా అలయన్స్ శుక్రవారం సాయంత్రం ఆన్‌లైన్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. శనివారం ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సంకీర్ణ సమావేశం ఏర్పాటు చేసింది. దీనిలో ఆమ్ ఆద్మీ పార్టీ పాల్గొనదు. ఈ విధంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా అలయన్స్‌తో తన సంబంధాన్ని పూర్తిగా ముగించింది.ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ తమ పార్టీ ఇండియా అలయన్స్ సమావేశాలకు హాజరు కాదని స్పష్టం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. తమ పార్టీ, అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే ఇండియా అలయన్స్ నుండి బయటకు వస్తున్నట్లు స్పష్టం చేశారని అన్నారు. టీఎంసీ, డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలతో ఆప్ సమన్వయం కొనసాగిస్తుందని, ఆ పార్టీలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇస్తున్నందున, ఆ పార్టీ వాటికి మద్దతు ఇస్తుందని రాజ్యసభ ఎంపీ అన్నారు.

2లో



# వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం..త్వరలోనే

వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రెండు వందల కోట్లతో ప్రారంభమైందని.. మరో రెండు వందల కోట్ల వరకు బడ్జెట్ పెరిగే అవకాశం ఉందన్నారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రేపు రాజస్థాన్‌కు ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు..

# కాంగ్రెస్ మంత్రుల ఫోన్లు ట్యాప్.. కేటీఆర్ సంచలనం!

ఖమ్మం, జులై 18: ఈరోజు ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ అక్కడ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? అని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. లోకేష్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని.. లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని సెటైరికల్ పంచ్ వేశారు.

# తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదు

తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని నారాయణ సూచనలు చేశారు.

# భారత కూటమి నుండి ఆప్ దూరం.

భారత కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమేనని అన్నారు. దీని తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పంజాబ్, గుజరాత్ ఉప ఎన్నికలలో ఒంటరిగా పాల్గొంది. ఈ విధంగా, ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే భారత కూటమికి దూరమైంది.

# పుస్తకాలు మన జీవిత నేస్తాలు

## మండల విద్యాధికారి వాసం ప్రభాకర్

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 18)** పుస్తకాలు మన జీవిత నేస్తాలు అని చదువు మనలను ఉన్నత స్థానంలో నిలబెడుతుందని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నాగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు నిర్వహించిన మోటివేషన్ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని విద్యార్థినులు చిన్నప్పుటి నుండే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా పయనించాలని సూచించారు. అనంతరం ఈటూరు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి విద్యార్థినులకు మన కుటుంబ నేపథ్యం, పేదరికం విద్య, విద్య సమాజం,ఆడపిల్లల చదువు కుటుంబంలో మార్పు, లక్ష్యాలు,శారీరక మానసిక మార్పులు ఆందోళనలు ఆరోగ్యంపై ప్రభావం పరిష్కారాలు, సమవయస్కులు సామాజికమాధ్యమాల ప్రభావం,ఆన్ లైన్ స్కామ్స్ అప్రమత్తం, పుస్తకాలు మన జీవితం నేస్తాలు అనే అంశాల పైన విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఎండీ. షరీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పార్కింగ్ స్థలంగా మారిన బస్ షెల్టర్

**నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డు బస్ షెల్టర్లో దర్జాగా ద్విచక్ర వాహనాల పార్కింగ్**

**నిలబడలేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 18)**మండల పరిధిలోని నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డు వద్ద సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ఉన్న ప్రయాణికుల ప్రాంగణం పార్కింగ్ స్థలంగా మారింది.ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణంలో దర్జాగా ద్విచక్ర వాహనదారులు పార్కింగ్ చేసి వెళ్తున్నారు.దీంతో ప్రజలు అక్కడ కూర్చోవడానికి, నిలబడానికి స్థలం లేక ద్విచక్ర వాహనాల మధ్య నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షాకాలం వర్షం పడితే నిలబడడానికి కూడా స్థలం లేకుండా ద్విచక్రవాహనాలు నిలిపారని ప్రయాణికుల ఆవేదన. బస్ షెల్టర్ ముందు గుంత ఏర్పడి నీరు నిలుస్తుందని వర్షాకాలం కావడంతో వ్యాధులకు నిలయంగా మారే అవకాశం ఉన్నదని అలాగే వాహనదారులకు ప్రయానానికి ఇబ్బందికరంగా మారుతుందని ఆ గుంతను పూడ్చాలని ఆర్ అండ్ బి అధికారులను ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా



ప్రయాణికుల ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయకుండా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయానికులు కోరుతున్నారు. సదరు బస్ షెల్టర్ దగ్గర వాహనాలు పార్కింగ్ చేయద్దు అని బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దేవాదుల నీళ్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తాం..

**దేవాదుల నీళ్లు లేక ఆగమైతున్న రైతులు:**

**అన్నం పెట్టే రైతన్నకి ఇన్ని తిప్పల**

**రైతులు కన్నెర్ర చేస్తే కూలిపోక తప్పదు**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం మాదాపురం నుండి పాలకుర్తి గూడూరు వరకు సాగునీటి కోసం రైతులతో కలిసి పోరుబాట పట్టిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. దేవాదుల నీటితో చెరువులు నింపాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా 15 కిలోమీటర్ల పాదయాత్ర లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు రైతుల గోసను వివరించిన రైతులు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు మోసం చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. మూడు రోజులలో కాలువలకు దేవదుల నీళ్లు ఇవ్వకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు రైతులతో మహాధర్న కార్యక్రమం చేపడతామని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు ఒక ఎకరం కూడా ఎండి పోలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కరువు వచ్చిందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో రైతులు బాగుండాలని రిజర్వాయర్ ల కోసం 370 కోట్లు కేటాయించేలా కృషి చేస్తే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినంక ముందుకు సాగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చి 18 నెలలో అవుతుందని. కనీసం రైతుల గురించి పట్టించుకునే పాపానే పోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే వేల ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయాయని రైతులకు రైతుబంధు, రైతు బీమా ,రుణమాఫీ లేదని ప్రభుత్వంపై



మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నప్పుడు. ఓకే ఎకరం కూడా ఎండి పోలేదని ఏ కాలంలో చూసిన నీళ్లు వాగులు వంకలు పొంగిపొర్లయని అన్నారు. ఎర్రబెల్లి పాదయాత్ర కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున కదిలి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో మేము సైతం అంటూ ప్రజలు రైతులు పాదయాత్రలో దయాకర్ రావు కోసం ముందడుగు వేసి పాదయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, జిల్లాబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, వంగ అర్జున్, కోతి ప్రవీణ్, కారు పోతుల యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ యువజన,నాయకులు, మహిళలు, భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా జగధీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు






**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 18)** నాగారం మండల కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామమైన నాగారంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నాగారం ఎక్స్‌రోడ్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్వగృహంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుంటకండ్ల రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, యారాల రాంరెడ్డి, కూరం మణి వెంకన్న, చిల్లర చంద్రమౌళి, కన్నెబోయిన మల్లేష్, ఈదుల కిరణ్, ఈరేటి అంజి, కన్నెబోయిన కుమార్, చిప్పలపల్లి చిరంజీవి,చిప్పపల్లి సోమయ్య, పేరాల యాదగిరి, వడ్డే పరుశరాములు, తీగుళ్ల ప్రశాంత్, ఎల్క సైదులు, దేవరకొండ మురళీ, కన్నెబోయిన బాలమ్మ, బండగొర్ల ఎల్లయ్య, భద్రయ్య,యాదగిరి, నాగార్జున, నరేష్, శ్రీను, ఆవుల భాను, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 18(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (19.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యన్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ.

ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కె.ఎల్.ఆర్ కాలనీ, యమనం పేట్ అండ్ ఘనపూర్ ఇండస్ట్రియల్ ఏరియా. ఉదయం11.30 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్.

మధ్యాహ్నం 12.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్.

మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్.

మధ్యాహ్నం 15.30 నుండి 16.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘూట్ కేసర్ టౌన్.

పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం(19.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1500 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మినీ సింగపూర్, మోడీ బిల్డర్స్, నీలిమ హాస్పిటల్, వైభవ్ కాలనీ, పోచారం అగ్రికల్చర్ ఏరియా, ఇన్ఫోసిస్ హాస్టల్, సిరినియా హిల్స్, శివాలయం టెంపుల్ ఇన్ పోచారం, పోచారం విలేజ్, అన్న నగర్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎంక్లేవ్, రాజీవ్ సద్భావన ఏరియా ఆల్ బ్లాక్స్, జోడిమెట్ల, హిమగిరి కాలనీ, మన్నాని కాలనీ, అరుంధతి కాలనీ, వెంకట సాయి నగర్, స్వర్ణ గిరి కాలనీ, వెంకటాద్రి టౌన్ షిప్ ఫేస్ 2, సాయి నగర్. ఉదయం 11.00 నుండి 1130 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, సత్తిరెడ్డి ఏజీయల్ బావి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సేజ్ స్కూల్ నియర్ బై, బాపూజి నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, ధరణి కాలనీ, సుదర్శన్ నగర్ కాలనీ. ఉదయం 11.30 నుండి 1200 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెస్ట్ కమలానగర్, భరత్పూర్ కాలనీ, వినాయక నగర్, శ్రీనివాస్ నగర్, ఓం విహార్ కాలనీ, మారుతి నగర్, ప్రశాంతి నగర్, శ్రీ సాయి నగర్, క్రాంతి కాలనీ, విజి ఓలిని, వివేకానంద కాలనీ. ఉదయం 12.00 నుండి 1230 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ ఓల్డ్ విలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ





**నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి :** నియోజకవర్గంలోని చందానగర్ విభాగ పరిధిలో శ్రీదేవి థియేటర్ రోడ్డునుంచి అమీన్‌పూర్ వరకు రెండు కిలోమీటర్ల ఏడువందల మీటర్ల పొడవుతో నాలుగు లైన్ ప్రధాన రహదారి విస్తరణ, రెండు లైన్ సేవా రహదారి విస్తరణ పనులను పీ.ఏ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో పాటు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పనులకు నలభై ఐదు కోట్ల రూపాయల వ్యయం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి అవుతుందని, ఇప్పటికే పదహారు వందల ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరితగతిన రహదారి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని, సమయం, వాహనాల ఇంధనం ఆదా అవుతాయని అన్నారు.అమీన్‌పూర్ సరస్సు, దాని పక్షులు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధితో పరిశీలకులు, పరిశోధకులు మరింత రాబోతారని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సులభంగా చేరేలా ఈ రహదారి మార్గం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

చివరిగా, ప్రధాన రహదారులు, సేవా రహదారులు, ప్రత్యామ్నాయ రహదారులు, పైవంతెనలు, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ రహిత సమాజాన్ని సృష్టించేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి చర్యలు 50 సంవత్సరాల చరిత్రలోనే గొప్పవి అని గాంధీ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ శాఖ ప్రాజెక్టు అధికారి హరీష్ బాబు, సహాయ ఇంజినీర్లు శివకృష్ణ యాదవ్, సౌమ్య, పట్టణ ప్రణాళిక శాఖ ఏసీపీ నాగిరెడ్డి, టీ.పి.ఎస్ రోహన్, నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, కాలనీల అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ నాయకులు





**ఉప్పల్ జూలై 18( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు ను శుక్రవారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, అన్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్ లో ఆర్ట్ గ్యాలరీ నీ ప్రారంభించిన . ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ .జంగా రాఘవరెడ్డి





**కాజీపేట జులై 18 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 47 వ డివిజన్ బాపూజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిత వెంకటేష్ ఆర్ట్ గ్యాలరికి తెలంగాణా రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆర్ట్ గ్యాలరని ప్రారంభించారు.

ఈ సందర్భాగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది ఆర్ట్సనే కెరీర్గా ఎంచుకొని జీవితంలో ముందుకూ వెళ్తారు అదేవిధంగా అందరి ప్రోత్సాహంతో మహిత వెంకటేష్ ఆర్ట్ గ్యాలరికి పేరిట కళాప్రదర్శన ఏర్పాటు చేసి సందేశాలతో చక్కటి చిత్రాలు గీసి అందరిని ఆలోచింపజేశారని అన్నారు విద్యార్థులకు ట్రెండ్ సెట్టర్గా ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శన ఏర్పాటు చేయడం సంతోషదాయకామని అన్నారు ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్ బోయిన కుమార్ యాదవ్ కొంద్ర నర్సింగ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మద్దెల శోభారాణి గంగుల రాజిరెడ్డి రావుల విద్యాసాగర్ సత్యవరం మధుకర్ సురేందర్ ఇమ్మడి బాబు వంశి రాజారపు స్వామి కటుకూరి రమేష్ అర్జున్ మహమ్మద్ దేవర రమేష్ సాయిరాజ్ మహేందర్ రెడ్డి శీను శివాజీ చిన్న యాసిన్ జార్జ్ మాచర్ల శేఖర్ వినయ్ మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సుభాష్ నగర్ కాలనీవాసులు

## ౧- మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పరా సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ లోని సుభాష్ నగర్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నూతన పైపు లైన్ల నిర్మాణానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారం తో రూ.3.15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరైన సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ కాలనీవాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సుభాష్ నగర్ అభివృద్ధికి నోచుకోవడం లేదని డ్రైనేజీ సమస్య తీవ్రతరమై ప్రజలు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో మాట్లాడి సుభాష్ నగర్ కు డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి కి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్, మక్తలా బాలరాజ్, పర్వతాలు, మధుసూదన్ రెడ్డి, సురేష్, జోష్, ఫసియుద్దీన్, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, ఉపేందర్ రెడ్డి, సమీర్, సోనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలకుంట బాలకృష్ణ




**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 18)** వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ను హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని వారి కార్యాలయంలో మరియు ఆర్.కృష్ణయ్యను వడ్డెర ముద్దుబిడ్డ మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర మేల్కొల్పు సంఘాన్ని బలోపేతం చేయాలని,రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వ్యాప్తంగా జాతిని బలోపేతం చేసి మనకు రావాల్సిన నిధులు, నియామకాల కకొరకై కొట్లాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడదల మధు, గొలుసుల మహేష్,బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 18)** నాగారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహసీల్దార్ హరికిషార్‌శర్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులు, కుటుంబ సభ్యులను నమోదు చేసుకున్న లబ్దిదారులు సకాలంలో వచ్చి రేషన్ కార్డులు తీసుకోవాలన్నారు. మండలానికి 429 నూతన రేషన్ కార్డులు, 919 కుటుంబ సభ్యుల నమోదు కార్డులు మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులు రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట డీటీ షాహిన్‌బేగం, సీనియర్ అసిస్టెంట్ షఫీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గుడికి లోపల భూమిని కూడా వదలని హౌసింగ్ బోర్డ్ అధికారులు



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్ ):** బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ మూడవ రోడ్డులో ఉన్నటువంటి వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారు హౌసింగ్ బోర్డ్ అధికారులు. ఆలయ ప్రాంగణం లోపల ఉన్నటువంటి ఖాళీ స్థలానికి ప్రహరి గోడ కట్టాలని హౌసింగ్ బోర్డ్ అధికారులు రావడంతో స్థానికంగా ఉన్నటువంటి భక్తులు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్, జైశ్రీరామ్, జైశ్రీరామ్ , జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చాడ సరితా రెడ్డి కుటుంబం సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**వేలేరు (నమస్తే హైదరాబాద్ ):** వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామంలో మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి ఇటీవల మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

మోటకొండూరు, జూలై 18 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మండలకేంద్రంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనులు ఎలా సాగుతున్నాయని లబ్ధిదారుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, మట్టి కొరత లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయురాలు అత్యవసర పరిస్థితుల్లో ఇంటికి వెళితే తప్పనిసరిగా సీఎల్ పెట్టాలి తప్ప మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో రాయకుడదని సూచించారు. బా లికల పాఠశాలలో పురుషులు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. కంప్యూటర్ అపరేటర్‌ను వెంటనే ఇక్కడి నుంచి వేరే చోటికి పంపించాలని సంబంధిత అధికారులను అదేశించారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దని తెలిపారు. వి ద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని ఏఎన్ఎంకు సూచించారు.

# శ్రీ ముసలమ్మ తల్లి శాకాంబరిగా కూరగాయలతో అలంకరణ

**కాజీపేట జూలై 18 నమస్తే హైదరాబాద్** ఆషాడ మాసం సందర్భంగా హనుమకొండ జిల్లా కాజీపేట లోని డీజిల్ కాలనీ రైల్వే దేవాలయ సముదాయంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ సముదాయంలో స్వయంభూ గా కొలువైనటువంటి శ్రీ ముసలమ్మ తల్లి అమ్మవారికి శాఖంబరిగా అన్ని రకాల కాయగూరలతో అలంకరణ చేశారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదారులు స్వీకరించారు .అనంతరం ఆలయ అర్చకులు. ముత్తైదువులతో సామూహికంగా లలిత పారాయణం సహస్రనామం మరియు అష్టోత్తర పూజలు కార్యక్రమాలు . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాఖంబరి ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ మాట్లాడుతూ ఆషాడమాసంలో గ్రామ దేవతల అయినటువంటి అమ్మవార్లకు శాకంబరీగా అలంకరణ చేసినట్లయితే ఆ ఊరి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారు అని శాస్త్రం సూచిస్తుంది అని తెలిపారు ఈ ఉత్సవం లో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ చైర్మన్ . సిరిపురం వెంకటయ్య, ఆలయ సెక్రటరీ , పగడాల సూర్యరావు, ఆలయ పూజారులు మారుతి వెంకటప్రసాద్ శర్మ , ప్రతాప రాజేష్ శర్మ , మంద శ్రీ ప్రణవ శర్మ మరియు, అమ్మవారి ఉపాసకులు సంధ్య . మహిళా భక్తమండలి , స్థానిక మహిళా భక్తులు.. పాల్గొన్నారు..

# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దెందుకు కంకణబద్ధులు అవుదాం. మంత్రి కొండా సురేఖ





**వరంగల్ 18 జూలై నమస్తే హైదరాబాద్** మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ కొండా సురేఖ అన్నారు.

శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాలికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు.

ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా తరపున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ పఠాన్ బస్తీ,జమా మస్జిద్ బస్తీల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి : నెమలి అనిల్ కుమార్

## ౹వాటర్ వర్క్స్ ఏ ఈ. శ్రీ సిరాజ్ కి వినతి పత్రం అందజేసిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ పఠాన్ బస్తీ,జమా మస్జిద్ బస్తీల్లో ఇటీవలే నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా బస్తీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న నీటి సమస్య గురించి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ వాటర్ వర్క్స్ ఏ ఈ. శ్రీ సిరాజ్ కి వివరించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ పఠాన్బస్తీ జమా మసీద్ బస్తీల్లో ప్రజలు త్రాగునీటి సమస్యకు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఈకి వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ ,అన్వర్ ,రఘు ,హరి లు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్ల మంజూరు . కొండా సురేఖ





**వరంగల్ జులై 18 నమస్తే హైదరాబాద్** శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంపరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి సురేఖ తెలిపారు. గత పాలకుల హాయంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్నబియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి కొండ సురేఖ తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన ఆషాడ మాస బోనాల ఉత్సవాలు



**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ ప్రధాన రహదారిపై చెరువు కట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజుల పాటు పండుగను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు తెలిపారు.

శుక్రవారం అమ్మవారు శాకాంబరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారి మూల మంత్ర హోమం, మధ్యాహ్నం 1 గంటకు సామూహిక భోజన కార్యక్రమం, ఆదివారం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# దేవునూర్ గ్రామ ప్రజలకు సీజనేబుల్ వ్యాధులపై అవగాహన.పి.డి.ఎమ్.ఓ . డాక్టర్ కవిత





**ధర్మసాగర్ జూలై 18 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో సిజనేబుల్ వ్యాధులపై ప్రజలకు డాక్టర్ కవిత అవగాహన కల్పించారు డాక్టర్ కవిత మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యంగా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు జులై మాసం నుండి దోమల బెడద ఎక్కువగా ఉంటుంది వాటి వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు వస్తాయని చెప్పడం జరిగింది అదే కాకుండా మనం ఉండే చుట్టుపక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎవరి ఆరోగ్యం పట్ల వారే శ్రద్ధ వహించాలని డాక్టర్ కవిత అన్నారు ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే నేరుగా వచ్చి సంప్రదించాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రూప ఏఎన్ఎం లు %చీ% విజయలక్ష్మి ,%ం% విజయ ఆశా వర్కర్లు రమ , సబిత, అరుణ వజిత్ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఇంటి పన్నులే ఆధారం

నిధుల్లేక పంచాయతీల్లో అభివృద్ధి పనులు నిలిచాయి. కనీసం చెత్తను డంపింగ్ యార్డులో వేద్దామన్నా, ట్రాక్టర్‌లో డీజిల్ పోయించేందుకు కూడా డబ్బుల్లేవు. దాతలను అడిగి గ్రామకార్యదర్శులు అంతోఇంతో పనులు చేయిస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర నిధులు నిలిచిపోయాయి. దీంతో నిధులకు కొరత ఏర్పడింది. గ్రామ కార్యదర్శులే ఆస్తిపన్నుతో పాటు సొంతంగా అప్పులు చేసి కొన్ని పనులను కొనసాగిస్తున్నారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉంటుంది. ఈ సమయంలో గ్రామాలు ఎంతో పరిశుభ్రంగా ఉంచాల్సి ఉంటుంది. వర్షాకాలం వ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉంటుంది. ఈ సమయంలో గ్రామాలు ఎంతో పరిశుభ్రంగా ఉంచాల్సి ఉంటుంది. ఈ ఏడాది పంచాయతీల జనాభా ఆధారంగా 15వ ఫైనాన్స్ నిధులు విడుదలవుతాయి. ఒక వ్యక్తి రూ.99.05 చొప్పున విడుదల చేస్తారు. ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తం బడ్జెట్‌లో 15 నుంచి 20శాతం అధికంగా నిధులు విడుదలవుతాయి. అదేవిధంగా స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన ద్వారా జనాభాధారంగా నిధుల విడుదల ఉంటుంది. ప్రస్తుతం పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు నిలిచిపోయాయి. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి ట్యాంకులు, వీధిలైట్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన నిధులతో ఇతర అనేక పనులు చేపట్టాల్సి ఉంది.

# గణపతి విగ్రహ తయారీదారులతో భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధుల సమావేశం





**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో గణపతి విగ్రహ తయారీ దారుల సమావేశానికి ముఖ్య అతిధిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి రాష్ట్ర కార్యదర్శి శశిధర్, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గణపతి విగ్రహ తయారీదారుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎలాంటి సమస్యలు తలెత్తిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారితో మాట్లాడి పరిష్కరిస్తామని, రోడ్లపై విగ్రహాల తయారీ, అమ్మకాలు చేయకూడదని ప్రజలకు ఇబ్బందికరంగా ఉండకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్న సూచించారు. ఈ సమావేశంలో ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్,సమితి ప్రతినిధులు గొనె శ్రీకాంత్, ఇంద్రాల రమేశ్ ,వెంకన్న , దేవేందర్ రెడ్డి , నామ కార్తిక్ , శివ , రాంరాజ్ యాదవ్ , అఖిలేష్ గౌడ్ , విగ్రహ తయారీ దారులు సీతమ్మ , శ్రీనివాస్ గుప్తా , బలిరాం , రాందాస్ , దేవ్ తది తరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో వంద పడకల ఆసుపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

## ౨- దిశా కమిటీ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భగా ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి స్థలం, మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూం లో లిఫ్ట్ లు పనిచేయడం లేదని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం:మందుముల పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, జూలై 18 ( నమస్తే హైదరాబాద్ ):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలుక శైలజ రూ.60 వేలు,శివరాత్రి నరేష్ రూ.47 వేలు,పూజల ప్రతాప్ రూ.60 వేలు,ముదిగొండ సుభద్ర రూ.60 వేలు, కే వెంకటేష్ రూ.55 వేలు,ఎం వి ముత్తు రూ.60 వేలు,పింకీ దేవి రూ.39 వేలు,తిరుపతి రాధిక రూ.36 వేలు,కే అప్పారావు రూ.60 వేలు,

చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జి. విజయకుమార్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, విట్టల్ నాయక్, లూకాస్, గరిక సుధాకర్, అశోక్,భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్,లింగం, రాజన్న,బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం-గోపాలగిరి ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో

# పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజల నుంచి ఘన స్వాగతం.





**( నమస్తే హైదరాబాద్ ):** తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో జరిగిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. డీజే సప్పులతో, పూల హారాలతో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వారికి గౌరవాన్ని చాటారు.. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్.రెడ్డి.మాట్లాడుతూ.గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివి. నా జీవితానికి, రాజకీయ ప్రస్థానానికి బీజం పడిన ప్రదేశాలు ఇవే. ఐదు తరాలుగా మా హనుమాండ్ల కుటుంబం ఈ ప్రాంతానికి సేవలందిస్తోంది. ఈ సేవా పథం ఇకపై మరింత శక్తిగా కొనసాగుతుంది అని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు..నా సొంత గ్రామమైన చెర్లపాలెం, గోపాలగిరి కి రావడం ఎంతో గర్వకారణం. మన గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం. ఇందుకోసం నా కోడలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో సమష్టిగా పనిచేద్దాం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మనందరిమీద ఉన్న బాధ్యత అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..గ్రామాభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొంటూ, ప్రజల ఆదరణతో ముందుకు సాగుతానని వారు స్పష్టం చేశారు.

# మా సభను జయప్రదం చేయండి

## శ్రమశక్తి అవార్డు గ్రహీత బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్



**ధర్మసాగర్ /జూలై 18 (నమస్తే హైదరాబాద్)** భవన నిర్మాణా రంగాల కార్మిక సంఘం రాష్ట్ర మహా సభ సిద్దిపేట లో ఈనెల 28న నా హైదారబాద్ రోడ్ కు కొండమల్లయ్య గార్డెన్ లో జరుగును . మహాసభను విజయవంతం చేయాలని శ్రమశక్తి అవార్డు గ్రహీత బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్ణపురంలో కొత్తపల్లి భిక్షపతి గారి అధ్యక్షతన కార్మిక మహా సభ వాల్ పోస్టర్ విడుదల చేశారు.ముఖ్యఅతిథిగా గిన్నారపు మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ ఈ కార్మిక మహా సభ కు ముఖ్య అతిథిలుగా కార్మిక శాఖ మరియు గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట్ స్వామి మరియు బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షులు ధరీపేల్లి చంద్రం వస్తున్నారని అన్నారు.కార్మికులంతా ఏకమై రావాలని అన్నారు మన కార్మిక సమస్యలను మంత్రి వర్యుల దృష్టికి ఈ నెల 28 తారీఖు సోమవారం రోజున తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారం కొరకు మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య రాష్ట్ర కార్యదర్శి నల్ల స్వామి జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య హన్మకొండ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి భిక్షపతి కరుణపూరం అధ్యక్షులు జాన్ గ్రామ కమిటీ తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఏఆర్ ఎస్ఐ పండుగ నర్సయ్య గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు...



**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఏఆర్ ఎస్ఐ పండుగ నర్సయ్య అనారోగ్యంతో మరణించగా నేడు ఆయన అంతిమయాత్రలో పాల్గొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ఉచిత పశు వైద్య శిబిరం



**( నమస్తే హైదరాబాద్ )** ఈ రోజు శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో కక్కిరాలపెల్లి గ్రామం, ఐనవోలు మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఈ కార్యక్రమంను, నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట, సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను ప్రభుత్వం బడ్జెట్ కెటాయించనైనదని, అందులో భాగంగానే వర్ధన్నపేట ,ఐనవోలు, రాయపర్తి మండలంలో ఇట్టి పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాము.రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు ఎండి మహబూద్,బండి సంపత్ గౌడ్,కర్ర మాలతి రెడ్డి,అల్ల కొమురయ్య,పుల్లూరు దామోదర్ మార్కెట్ కార్యదర్శి యమ్.శ్రీనివాస రాజు, సభ్యులు ఎండి.ఖాజామియా, పుల్లూరు దామోదర్, డాక్టర్ శరత్ కుమార్, మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హామీల అమలులో నిర్లక్ష్యాన్ని విడనాడాలి.

**నిర్మల్ జిల్లాలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలేక్టర్ కార్యాలయం ముందు పిఓడబ్ల్యూ(విముక్తి) ధర్నా.**

**ఆ సంస్థ జిల్లా కన్వీనర్ చుక్కల కళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం**

**ముఖ్య అతిథిలుగా హాజరైన ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పి.సునీత.**

**తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం టియుజేఏసి చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలని విజ్ఞప్తి.**

**కలేక్టర్ కార్యాలయంలో ఏ.ఓ.సూర్యారావు గారికి సమర్పించిన వినతిపత్రాలు.**





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే యుద్ద ప్రాతిపదికన అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ-విముక్తి) నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 2025, జూలై-18, శుక్రవారం రోజున స్థానిక నిర్మల్ జిల్లా కలేక్టర్ కార్యాలయం ముందు ఆ సంస్థ జిల్లా కన్వీనర్ చుక్కల కళ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. స్థానిక నిర్మల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ అధికారులు చూపిస్తున్న జాప్యం, నిర్లక్ష్యం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజా పాలన పత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అర్హులైన వారికి అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు పి.సునీత హాజరై ప్రసంగించారు. ధర్నాలో పాల్గొన్న మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి వారు వ్యక్తిగతంగా కలేక్టర్ కార్యాలయంలో ఏ.ఓ. సూర్యారావు గారికి వినతి పత్రాలను సమర్పించారు. వినతిపత్రాలలోని లబ్ది దారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు.
ఖాళీగా ఉన్న వారి స్థలాల్లో తమ ఇంటి నిర్మాణం కొరకు అప్లైచేసుకున్న ప్రతిఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా యుద్ద ప్రాతిపదికన అందివ్వాలని, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున ఇప్పటిదాకా కొత్తగా అప్లై చేసుకూన్న కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, వెంటనే రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని, బీడి కార్మికులకు పెన్షన్, కరువు భత్యం, రోజుకు కనీసం వెయ్యి బీడీల పని, కనీస వేతనాల జీ.ఓ.ను అమలుచేసి, అర్హులైన వృద్దులు, వికలాంగులు, వితంతు పించన్లు, పి.ఎఫ్ మరియు ప్రతి మహిళకు ఇస్తామన్న ఆర్థిక సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:

తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి గత సంవత్సర కాలంగా తెలంగాణ జాయింట్ యాక్షన్ (టియుజేఏసి) కమిటీ చేస్తున్న కృషిని, పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. న్యాయమైన ప్రజాస్వామికమైన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు కేసులతో సంభందం లేకుండా నిస్వార్థంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో త్యాగాలు చేసి, నష్టపోయిన వారికి ఉపాది కింద ఒక కోటి రూపాయల ఆర్థిక సహకారం అందించి, ఇల్లులేని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కొరకు బ్యాంకుల నుండి లోన్ సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, వారి పిల్లలకు ఉచిత విద్యా లాంటి తదితర సమస్యలను ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలరని కలేక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యూ పి.సునీత, నిర్మల్ జిల్లా కన్వీనర్ చుక్కల కళతో పాటు సుశీల, సైయద్ శమాన, శిప్ప లతిక, పి.రేణుక, పోల్క నాగరాణి, శిల్ల గంగన్న, నందుర్క లక్ష్మీ తదితర 100 మంది ప్రజా పాలన మహిళా దరఖాస్తు దారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

**పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం...**

**నేడు 14వ డివిజన్ ఎనుమాముల, బాలాజీనగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గారు...**









**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల, బాలాజీ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....
అనంతరం లబ్ధిదారులు మహమ్మద్ తాసిబా - ఆరిఫ్, హన్మకొండ సుమలత కుటుంబాలకు బట్టలు పెట్టి ఆశీర్వదించి అభినందనలు తెలియజేసి నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు...
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...
అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతక్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుతలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సౌరం బుచ్చమ్మ, పత్రి రాజేష్, షేక్ జావిద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్, గ్రామ పార్టీల అధ్యక్షులు సౌరం చిన్నయ్య, కడెం కుమార్, గొలుసుల సంతోష్, వరంగల్ భాషా, ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, త్రికోవేల శీను, లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు సౌరం ప్రభాకర్, దామెర ఆనంద్, పురాణం రవి, పులిచెర్ల రాధాకృష్ణ, మహమ్మద్ జానీ, యూత్ నాయకులు నీలం రాజేష్, పిట్ట సుధీర్, భరత్, తో పాటు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

**జీ డ ఎం సి 55వ డివిజన్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్**

**రాబోయే రోజుల్లో ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానిది - గడ్డం శివరాం ప్రసాద్**

**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ అంబేద్కర్ భవన్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, 55వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్స్ ను అందజేశారు. వందలాది మంది లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు నాగరాజు మాట్లాడుతూ, "ఇల్లు ప్రతి కుటుంబానికి ఓ మూల స్థంభం. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ గృహ హక్కు కల్పించేందుకు కట్టుబడి పని చేస్తోంది. ఇందిరమ్మ ఇండ్లు నాటి నుండి గృహ నిరాశ్రయులకు ఆశగా నిలిచాయి. మళ్లీ అదే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి, సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతోంది," అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ మాట్లాడుతూ "ఇలాంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే నిజమైన ప్రజాసేవ అని కాంగ్రెస్ ప్రభుత్వంతో మరోసారి నిరూపించబడింది" అన్నారు.
ప్రజల అవసరాలు, అభివృద్ధి, మరియు న్యాయబద్ధంగా వనరుల పంపిణీ %-% ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలు అని ఆయన తెలిపారు. 2024లో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం పునరుద్ధరించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా నిలుస్తోంది. నిరుపేదలు, బలహీనవర్గాలకు , మరియు నిరాశ్రయులకు గృహాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, మరియు ప్రజలు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకంలో కొత్త కండీషన్.. ఇకపై కూలీలకు డబ్బులు రావాలంటే..

ఉపాధి హామీ పథకం.. ఎంతో మంది నిరుపేద గ్రామస్థులకు ఈ పథకం ఒక వరం. గ్రామాల్లో సరిగ్గా పని లేనివారిక ఇదొక జీవనాధారంగా మారింది. కానీ పలుచోట్ల ఈ పథకంలో అక్రమాలు చోటుచేసుకోవడం గమనార్హం. కొన్ని చోట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ శ్రామికుల పైసలు దోచుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. మరికొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లతో మంచి ఉంటూ పనికి రాకున్నా వచ్చినట్లు అటెండెన్స్ వేయించకుంటారు. ఈ అక్రమాలపై కేంద్రం ఫోకస్ పెట్టింది. క్షేత్రస్థాయి అవకతవకలు జరగకుండా కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఇకపై పనిచేసే చోట కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆదేశించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది.
గత సోమవారం నుంచే ఈ విధానం అమల్లోకి వచ్చింది. నేషనల్ మోబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో కార్మికుల ఫొటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫొటో ఉదయం 9గంటలకు తీసి అప్ లోడ్ చేయాలి. తర్వాతి ఫొటో సాయంత్రం 4గంటలకు తర్వాత తీయాల్సి ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫొటోలను పంచాయతీ సెక్రెటరీలు నిరంతరం పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలు సరిగ్గా తీశారు, ఎన్ని తియ్యలేదని అనేవి చెక్ చేయాలి. అన్నీ గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా స్టోర్ చేయాలని కేంద్రం తెలిపింది. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ఫొటోలు సరిగ్గానే ఉన్నాయా..? లేదా ఇతర ఫొటోలు అప్ లోడ్ చేశారా.? అటెండెన్స్‌లో ఏమైన వ్యతాసాలు ఉన్నాయా అనే విషయాలను అధికారులు క్షున్నంగా తనిఖీ చేయాల్సి ఉంటుంది.
ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు గ్రామ స్థాయిలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఎప్పటికప్పుడు రివ్యూలు జరిపి.. అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...

- పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం..
- ఇల్లు మంజూరు అయిన వాళ్ళు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని దసరా, దీపావళి నాటికీ గృహ ప్రవేశం చేయాలి...
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికు సహకరించిన గ్రామ, మండల/ డివిజన్ నాయకులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు...
- లబ్ధిదారులు ఎవరికైనా డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా...
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయల నగదు జమ అవుతాయి...
- పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...
- నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ కదుపులో పెట్టుకొని చూసుకుంటా సముచిత స్థానం కల్పిస్తా..
- ప్రజలు ఫామ్ హౌస్ లో ఉండే బాస్ కావాలా నిత్యం ప్రజల్లో ఉండే లీడర్ కావాలా తేల్చుకోవాలన్నారు..
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు..









**నమస్తే హైదరాబాద్ :** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేడ్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 1,2,3,43,44,45,46,55,56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 137 మందికి మంజూరు పత్రాలను నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

తొలుత ఎమ్మెల్యే నాగరాజును శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు...

అనంతరం కాజీపేట మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 36 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- ....

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలుకు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నానని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు...

గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బురధ జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని డ్రామారావు మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పినా కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు...

పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు....

అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 నంబర్ కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు..

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....





# ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు, చేపిస్తా...

**వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేపిస్తా...**

**శ్రీనివాస కాలనీ లోని రోడ్లు, డ్రైనేజీలను దశల వారిగా పనులు పూర్తి చేపిస్తాన్న ఎమ్మెల్యే నాగరాజు...**





**నమస్తే హైదరాబాద్ :**ప్రజల అవసరాల దృష్ట్యా ప్రతి కాలనీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం రోజున వర్ధన్నపేట నియోజవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట , శ్రీనివాస కాలనీలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ నీళ్లు ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానిక నాయకులు, ప్రజలు సమాచారం అందించగా నేడు క్షేత్రస్థాయిలో కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని త్వరితన పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు...

తొలుత ఎమ్మెల్యే నాగరాజును కాలనీ వాసులు బొకే అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-....

స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో నిధులు మంజూరు చేయించి రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయిస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తారని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు.గడిచిన పదేల్లలో చాలా కాలనీలలో డ్రైన్ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి స్టాంప్ డ్యూటీ నుంచి నిధులను తీసుకొని వచ్చి పనులను చేపిస్తామన్నారు...ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......



# ఇంజినీరింగ్ తొలి విడత సీట్లు కేటాయింపు.. విద్యార్థులు ఇలా చెక్ చేసుకోండి..

తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఎదురుచూపులకు ఎట్టకేలకు తెరపడింది. తొలి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు లిస్ట్‌ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. తమకు ఎక్కడ సీటు వస్తుందోనని విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూశారు. మొత్తం 83,054 సీట్లు అందుబాటులో ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 77,561 సీట్లు కేటాయించారు. 16,793 మంది విద్యార్థులకు సీట్లు రాలేదు. ఈడబ్ల్యుఎస్ కోటా కింది 6083 సీట్లను కేటాయించారు. ఇంకా 5493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. పలు కాలేజీలు 100శాతం అడ్మిషన్లను సాధించాయి. 6 యూనివర్సిటీలు, 76 ప్రైవేట్ కాలేజీలు 100 శాతం అడ్మిషన్లను పొందాయి. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22లోపు కాలేజీలో రిపోర్ట్ చేయాలని ఉన్నత విద్యామండలి సూచించింది. రెండో దశ కౌన్సిలింగ్ జూలై 25 నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవచ్చు. సీటు గురించి తెలుసుకోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి.. కాగా ఫస్ట్ ఫేజ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 28న ప్రారంభమైంది. 95,256 మంది విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అందులో సుమారు 94వేల మంది నచ్చిన కాలేజీల్లో సీట్ కోసం వెబ్‌ఆప్షన్స్ పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఏ కాలేజీలో సీటు వస్తుందోననే టెన్షన్ విద్యార్థుల్లో నెలకొంది. తాజాగా ప్రభుత్వం లిస్ట్ విడుదల చేయడంతో ఆ టెన్షన్ తీరింది. ఈ సారి ఫైస్ట్ టైమ్ మాక్ అలాట్‌మెంట్ విధానాన్ని ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా నచ్చిన కాలేజీలో సీటు రాకపోతే.. తొలివిడత సీట్ల కేటాయింపుకు ముందే విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ మార్పు చేసుకునే వీలును కల్పించారు. జూలై 12న ఈ విధానంలో 77వేల 154మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. అయితే అందులో 44వేలకు పైగా విద్యార్థులు తమకు నచ్చిన సీటు రాలేదని మళ్లీ కొత్త ఆప్షన్లు పెట్టుకున్నారు. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ సైతం ఇప్పటికే రిలీజ్ అయ్యింది. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం ఉంది.

# సినిమా



## సినీ ఇండస్ట్రీలో విషాదం.. నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

నటుడు ఫిష్ వెంకట్ (54) కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రెండు కిడ్నీలూ డ్యామేజ్ కావడంతో డయాలసిస్ కోసం కొన్ని రోజుల క్రితం బోడుప్పల్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్చారు కుటుంబ సభ్యులు. అయితే.. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని వైద్యులు చెప్పినట్లు ఆయన కుమార్తె ఇటీవల తెలిపారు. వైద్య సేవలు పొందలేని దీన స్థితిలో ఉన్నామని, దాతలు ఎవరైనా సాయం చేయాలని వేడుకున్న కొద్దిరోజులకే ఫిష్ వెంకట్ ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

ఇక.. ఫిష్ వెంకట్ అసలు పేరు మంగలంపల్లి వెంకటేశ్ కాగా.. ముషీరాబాద్ మార్కెట్‌లో చేపల వ్యాపారంతో ఫిష్ వెంకట్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ముషీరాబాద్‌లో నివాసం ఉంటున్న ఆయన.. నటుడు శ్రీహరి ద్వారా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. డైరెక్టర్ వీవీ వినాయక్ ఆయన్ను నటుడిగా పరిచయం చేశారు. ఫిష్ వెంకట్ వందకు పైగా చిత్రాల్లో హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీప్రియులను అలరించారు. ఆది, దిల్, బన్ని, అత్తారింటికి దారేది, డీజే టిల్లు లాంటి పలు హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం:

ఇక ఈయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ గతంలో సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం చేశారు. ఇలా ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యల కారణంగానే సరైన చికిత్స తీసుకోలేక ఫిష్ వెంకట్ మరణించారని తెలుస్తుంది. ఫిష్ వెంకట్ మరణం ఇండస్ట్రీకి తీరని లోటని పలువురు పేర్కొంటున్నారు. ఇక ఈయన మరణ వార్త తెలిసిన అభిమానులు తోటి నటీనటులు ఈయన మృతిపై స్పందిస్తూ సంతాపం తెలియజేస్తున్నారు.





## కిస్మిస్ నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదేనా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే

%చాలా మంది రాత్రిపూట కిస్మిస్లను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తింటారు.. మరికొందరు ఉదయం ఖాళీ కడుపుతో కిస్మిస్ నీరు కూడా తాగుతుంటారు. అయితే, ఆరోగ్య పరంగా ఇది మంచిదేనా? అనే విషయం చాలా మందికి తెలియకపోవచ్చు. ఇలా తీసుకోవటం వల్ల కలిగే ఫలితాల్లేంటో పోషకారహార నిపుణులు ఏం చెబుతున్నారో పూర్తి వివరాల్లోకి వెళితే%ా

కిస్మిస్ పోషక విలువలు, యాంటీఆక్సిడెంట్లతో నిండిన డ్రై ఫ్రూట్. కిస్మిస్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటప్పుడు కిస్మిస్ నీరు తాగడం కూడా ఆరోగ్యానికి అంతే ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. కిస్మిస్ నీరు శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి టాక్సిన్స్?లను తొలగిస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి హెల్ప్ చేస్తాయి. ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఉన్నప్పటికీ నానబెట్టడం వల్ల రక్తప్రవాహంలో వాటి విడుదలను నియంత్రిస్తుంది. పైగా మధుమేహ రోగులకు మంచి ప్రయోజనాలను అందిస్తుంది.

అంతేకాకుండా కిస్మిస్ నీరు తాగడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. ఇందులో ఎక్కువ మొత్తంలో ఐరన్ ఉంటుంది. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. కిస్మిస్ నీటిలో యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, ఇతర పోషకాలు ఉంటాయి. దీనిని తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య కూడా తగ్గుతుంది. కిస్మిస్ నీరు తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు కూడా బలంగా మారుతాయి.



## వారెవ్వా.. వేపాకులా మజాకా..?

ఉదయాన్నే వేపాకులు నమలడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మలబద్ధకం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వేపాకులు రక్తాన్ని శుభ్రపరచడంలో సాయపడతాయి. వేపాకులు నమలడం వల్ల రక్తంలోని మలినాలు తొలగిపోతాయి. రక్తం డీటాక్సిఫై అవుతుంది. ఉదయాన్నే కొన్ని వేపాకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్‌తో బాధపడేవారు రెగ్యులర్‌గా వేపాకులు నమలడం మంచిది.ఉదయాన్నే వేపాకులు నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోటిలోని చెడు బ్యాక్టీరియా తొలగుతుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. చిగుళ్లు బలంగా మారుతాయి. వేపాకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడతాయి. వేపాకులు నమలడం వల్ల శరీరంలో మలినాలు అన్నీ తొలగుతాయి. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది.

వేపాకులు నమలడం వల్ల శరీరంలో లోపల నుంచి క్లీన్ అవుతుంది. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలు, మచ్చలను తగ్గిస్తాయి. దీంతో మెరిసే చర్మాన్ని పొందవచ్చు. ఉదయాన్నే వేపాకులు నమలడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. దీంతో ఆందోళన, ఒత్తిడి తగ్గుతుంది. మానసికంగా బలంగా ఉండొచ్చు. వేపాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఉదయాన్నే వీటిని నమలడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. దీంతో సులభంగా బరువు తగ్గొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## ఆహారంలో ఫైబర్ ఎందుకు ముఖ్యం..

ప్రస్తుతం ఆరోగ్యంపై ఫోకస్ పెట్టేవారి సంఖ్య క్రమంగా పెరుగుతుంది. కరోనా వచ్చాక చాలా మంది హెల్త్‌పై శ్రద్ధ పెడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు ఉన్న ఆహారం తినాలి. ఈ రోజుల్లో ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ డైట్ మన ప్లేట్ నుండి ఫైబర్‌ను దాదాపుగా అదృశ్యం చేశాయి. ఫైబర్ అంటే పీచు పదార్థం. ఇది కడుపును క్లీన్‌గా ఉంచడంతో పాటు ప్రేగుల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. క్రమంగా ఈ సమస్య పెద్ద వ్యాధులుగా మారవచ్చు. ఫైబర్ లేకపోవడం వల్ల ప్రేగులు క్రమంగా బలహీనపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కడుపు సంబంధిత వ్యాధులు కూడా వస్తాయంటున్నారు. ప్రతిరోజూ 25 నుండి 30 గ్రాముల ఫైబర్ తీసుకోవడం ముఖ్యం. దీని కోసం మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలను చేర్చుకోవాలి. ఫైబర్ లేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

జీర్ణ సమస్యలు:ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అది లేకపోవడం వల్ల, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కడుపు ఉబ్బినట్లుగా, బరువుగా అనిపిస్తుంది.

అధిక ఆకలి: ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండినట్లు చేస్తుంది. మీకు తరుచూ ఆకలి వేస్తే మీ ఆహారంలో ఫైబర్ తక్కువ ఉందని అర్థం.



## మాంచెస్టర్‌లో చరిత్ర సృష్టించనున్న జడేజా.. అరుదైన లిస్ట్‌లో రెండో ప్లేయర్‌గా..

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అద్భుతంగా రాణించాడు. అతను అద్భుతంగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జడేజాకు అనేక రికార్డులు ఉన్నాయి. ఇప్పుడు అతను తన పేరుతో మరో రికార్డ్ నెలకొల్పేందుకు సిద్ధమయ్యాడు. సర్ గ్యారీ సోబర్స్‌తో పాటు రవీంద్ర జడేజా తన పేరును అరుదైన జాబితాలో చేర్చుకునే వీలుంది.రవీంద్ర జడేజా ఇంగ్లాండ్‌లో 27 ఇన్నింగ్స్‌ల్లో 40.95 సగటుతో 942 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఏడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను వరుసగా నాలుగు అర్ధ సెంచరీలు సాధించాడు. జడేజా కంటే ముందు, వెస్టిండీస్ లెజెండ్ సర్ గ్యారీ సోబర్స్ ఇంగ్లాండ్‌లో గొప్ప ఘనత సాధించాడు. 6వ, 11వ నంబర్ మధ్య బ్యాటింగ్ చేస్తూ 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఆటగాడు అతను. అతను 16 ఇన్నింగ్స్‌ల్లో 84 సగటుతో 1097 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి.ఇంగ్లాండ్‌లో టెస్ట్ క్రికెట్‌లో వెయ్యి పరుగులు పూర్తి చేయడానికి ఈ భారత ఆల్ రౌండర్ కేవలం 58 పరుగుల దూరంలో ఉన్నాడు. మాంచెస్టర్‌లో జరగనున్న నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు కూడా ఈ ఘనత సాధించాలని కోరుకుంటున్నాడు. అంతకుముందు, ఇంగ్లాండ్‌లో వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలు సాధించిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్‌గా జడేజా నిలిచాడు. అంతకుముందు, సౌరవ్ గంగూలీ, రిషబ్ పంత్ ఈ ఘనత సాధించారు. జడేజా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో 109 సగటుతో 327 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.మాంచెస్టర్ టెస్ట్ టీం ఇండియాకు చాలా ముఖ్యం. ఈ మ్యాచ్ గెలవాలి. నిజానికి, ఈ రెండు జట్ల మధ్య ఇప్పటివరకు మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. అందులో ఇంగ్లాండ్ 2-1తో ముందంజలో ఉంది.రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ గెలిచింది. రెండవ టెస్ట్‌లో భారత్ గెలిచింది. ఇంగ్లాండ్ లార్డ్స్ టెస్ట్‌ను గెలుచుకుంది. మాంచెస్టర్‌లో ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..